## మిలియనీర్ల క్విట్ ఇండియా



ఈ ఏడాది ఏకంగా 4,300 మంది రెడీ

కేంద్రం నిబంధనలే ప్రధాన కారణం › 8


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 20.6.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 357 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

త్రయోదశి

గురువారం, సూర్యోదయం: 5-42, సూర్యాస్తమయం: 6-53. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: త్రయోదశి ఉదయం 7-50 వరకు, తదుపరి చతుర్దశి. నక్షత్రం: అనురాధ సాయంత్రం 6-09 వరకు. వర్జ్యం: రాత్రి 11-49 నుంచి రాత్రి 1-25 వరకు. రాహుకాలం: పగలు 1-56 నుంచి పగలు 3-34 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-06 నుంచి ఉదయం 10-58 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-21 నుంచి సాయంత్రం 4-14 వరకు. అమృతకాలం: ఉదయం 7-25 నుంచి ఉదయం 9-40 వరకు.

# కరెంటు లేదంటే కేసే!

## జర్నలిస్టు రేవతిపై పోలీసు కేసు నమోదు



- కరెంటు కోతల ట్వీట్‌పై బాధితురాలికి అండగా నిలిచినందుకే!
- ఏఈ ఫిర్యాదుతో ఎల్బీనగర్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు
- కరెంటు కోతలను లేవనెత్తిన వినియోగదారు కృతికకు బెదిరింపులు
- 'ఏ తరహా ప్రజాపాలన ఇది' అని మండిపడుతున్న నెటిజన్లు

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జూన్ 19 (నమస్తే తెలంగాణ): కరెంటు వైరును ముట్టుకుంటే షాక్ కొడుతుందని మనకు తెలిసిన విషయం. కానీ రాష్ట్రంలో కరెంటు కోతలను ప్రశ్నిస్తే పోలీసు కేసు నమోదవుతుంది.. ఇది మనం తెలుసుకోవాల్సిన విషయం. ఎందుకంటే.. తన నివాస ప్రాంత పరిధిలోని కరెంటు కోతలను ప్రస్తావించిన ఎల్బీనగర్‌కు చెందిన కృతికను విద్యుత్తు సిబ్బంది బెదిరించగా, రాచకొండ పోలీసులు ఒక అడుగు ముందుకేసి కృతిక బాధను ట్వీట్ చేసినందుకు జర్నలిస్టు రేవతిపై ఏకంగా పోలీస్ కేసు నమోదుచేశారు.

**మంగళవారం జరిగింది ఇదీ..**

హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ పరిధిలో ఉన్న ఆటోనగర్‌కు చెందిన కృతిక కరెంటు కోతలను ప్రస్తావిస్తూ రెండు రోజుల కిందట ఎక్స్ వేదికగా పోస్టు చేయడం.. పోస్టు తొలగించాలంటూ విద్యుత్తు సిబ్బంది ఆమె ఇంటికి వెళ్లి బెదిరించడం తెలిసిందే. తనపై విద్యుత్తుశాఖ అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని కృతిక పోస్ట్ చేయడంతో జర్నలిస్టు రేవతి ఆమెకు అండగా నిలిచారు. ఆమెతో మాట్లాడి ధైర్యం చెప్పే ప్రయత్నం చేసినట్టు తెలిసింది. ఇదే విషయాన్ని రేవతి తన పోస్టులో వ్యక్తపరిచారు. సోషల్ మీడియా యుగంలో › 2వ పేజీలో

# కోతలపై వితొండవాదం



జగిత్యాలలో



హైదరాబాద్‌లో

**చూస్తుంటే తొండలకు తెలంగాణపైనో, తెలంగాణ ప్రభుత్వంపైనో ఏదో కోపం వచ్చినట్టుంది. అందుకే ప్రాణాలను బలిపెట్టి మరీ రాష్ట్రంలో కరెంటు కట్ అయ్యేలా చేస్తున్నాయి. బుధవారం ఒకే రోజు అటు జగిత్యాలలో, ఇటు హైదరాబాద్‌లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలిగింది. రెండు చోట్లా కరెంటు కట్ కావడానికి కారణం ట్రాన్స్‌ఫార్మర్లపై తొండలు పడటమే అని విద్యుత్తు సంస్థల సిబ్బంది వివరణ ఇచ్చారు. జనం, పైఅధికారులు నమ్ముతారో లేదోనని సాక్ష్యంగా రెండు ట్రాన్స్‌ఫార్మర్లపై తొండలు పడి ఉన్న ఫొటోలను సైతం వారు ఎక్స్ (ట్విట్టర్)లో షేర్ చేశారు. జగిత్యాల సంఘటన బయటపడిన కొద్దిసేపటికే హైదరాబాద్ వ్యవహారం కూడా ఇలాగే జరగడం ఆసక్తికరంగా మారింది.**



మరోవిశేషం ఏమిటంటే జగిత్యాలలో జిల్లా విద్యుత్తు విభాగానికి బాస్ అయిన ట్రాన్స్‌కో ఎస్ఈ, జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతుండగానే కరెంట్ కట్ అయింది. ట్రాన్స్‌కో సూపరింటెండెంట్ ఇంజినీర్ గుండు సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయంతో పాటు, పరిశ్రమలు, గృహరంగాలకు 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్నామని చెబుతుండగానే కరెంట్ పోయింది. ఈ హఠాత్పరిణామంతో మాట్లాడుతున్న ఎస్ఈతో పాటు మీటింగ్‌కు హాజరైన విద్యుత్తు సిబ్బంది షాక్‌కు గురయ్యారు. ప్రతిపక్ష పార్టీల సభ్యులతో పాటు అధికార పక్ష సభ్యులు ఒకింత వెటకారంగా నవ్వడం కనిపించింది. అన్ని రంగాలకు 24 గంటల విద్యుత్తు ఇస్తున్నామని ఎస్ఈ చెబుతున్న సమయంలో కరెంట్ కట్ కావడంతో ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఎస్ఈ పత్రికా ప్రకటన విడుదల చేశారు. పట్టణంలోని రామాలయం గ్రౌండ్ దగ్గరలోని ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్‌పై తొండ పడడంతో ధరూర్ సబ్‌స్టేషన్ లోని ఎల్‌వీ బ్రేకర్ ట్రిప్ అయి విద్యుత్తు అంతరాయం కలిగిందని వివరించారు. 90 సెకన్లలోనే తొండను తొలగించి, కరెంటును పునరుద్ధరించామన్న వ్యాఖ్యలపై సోషల్‌మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి. – జగిత్యాల

### రెప్పపాటు కూడా కరెంటు కోత లేదు

రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఉంది

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టీకరణ › 2



మహబూబాబాద్ జిల్లా గూడురులో వైన్‌షాపు ఎదుట ఆందోళన చేస్తున్న స్థానికులు

## మాకు మంచి బ్రాండ్లే కావాలి

**వైన్‌షాపు ముందు గూడురు వాసుల ఆందోళన.. దుకాణాలను మూసేసిన యజమానులు**

గూడూరు, జూన్ 19: తమకు కావాల్సిన బ్రాండ్ల మద్యం అమ్మకుండా ఇతర బ్రాండ్ల మద్యం అమ్ముతున్నారని ఆరోపిస్తూ మద్యం ప్రియులు బుధవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో వైన్‌షాపు ముందు ఆందోళన చేశారు. మండల కేంద్రంలో మొత్తం మూడు మద్యం షాపులుండగా ఒక్క షాపులో కూడా తమకు కావాల్సిన బ్రాండ్ మద్యం లభించడం లేదని, యజమానులు సిండికేట్‌గా మారి అధిక ధరలకు › 3వ పేజీలో

# రింగ్‌మేకర్ ఎవరు?

## జూపల్లి వ్యాఖ్యలపై రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చ

## కొత్త బ్రాండ్లు తెచ్చే కెపాసిటీ ఎవరికుందంటూ ఆరా

- ప్రభుత్వంలో మంట పుట్టిస్తున్న 'కొత్త బ్రాండ్లు'
- తెరవెనుక ప్రభుత్వంలోని కీలక వ్యక్తి సన్నిహితుడు
- ఒకరిద్దరిని సస్పెండ్ చేసి కప్పిపుచ్చుతారని ప్రచారం
- అనుమతులు తాత్కాలిక నిలిపివేతే.. రద్దు కాలేదు
- ఇప్పటికీ కొనసాగుతున్న 'ప్రీమియర్' బీర్ల కొరత




హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహానికి కారణం ఏమిటి? మంత్రి చేసిన హెచ్చరికలు అధికారులకా? మరెవరినైనా టార్గెట్ చేశాయా? మంత్రికే తెలియకుండా ఎక్సైజ్ శాఖను ప్రభావితం చేసే శక్తి ఎవరికి ఉన్నది? కొత్త బ్రాండ్లను రాష్ట్రంలో ప్రవేశపెట్టడం వెనుక ఉన్న 'రింగ్ మాస్టర్' ఎవరు? ప్రస్తుతం రాష్ట్రంలోని రాజకీయ, వ్యాపార వర్గాల్లో తీవ్రంగా జరుగుతున్న చర్చ ఇది. రాష్ట్రంలో కొత్త మద్యం బ్రాండ్ల అనుమతి వ్యవహారం ప్రభుత్వంలో చిచ్చు పెట్టినట్టే కనిపిస్తున్నది. ఈ వ్యవహారం చిలికి చిలికి గాలివానలా తయారై ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో దుమారం రేపే పరిస్థితులు › 3వ పేజీలో

### తమిళనాడులో నాటుసారా తాగి 16 మంది మృత్యువాత › 3

**70 మందికి పైగా అస్వస్థత.. కలెక్టర్, ఎస్పీని సస్పెండ్ చేసిన సీఎం**



# యూజీసీ నెట్ పేపరూ లీక్

**తెల్లారే పరీక్షను రద్దు చేసిన యూజీసీ**

**పలు అవకతవకలు జరిగినట్టు సమాచారం**

**సీబీఐతో సమగ్ర దర్యాప్తునకు నిర్ణయం**

**నీట్ దుమారం వేళ సంచలన పరిణామం**

**కొత్తగా పరీక్ష నిర్వహిస్తామని ఎన్టీఏ వెల్లడి**

**మొన్న నీట్ .. నేడు నెట్.. వరుస లీకులు** › 8

**మోదీ హయాంలో పరీక్షలు అభాసుపాలు**



## కీచక ఎస్సై డిస్మిస్

**మహిళా హెడ్ కానిస్టేబుల్‌పై కాళేశ్వరం ఎస్సై లైంగికదాడి**

**రివాల్వర్‌తో బెదిరించి పలుమార్లు అఘాయిత్యం** › 12

**మరో ఇద్దరికీ లైంగిక వేధింపులు**

**భవానీసేన్ అరెస్టు.. రిమాండ్**

**సర్వీస్ నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ**

**ఉపాధ్యాయ ప్రమోషన్లు**

## నిరాటంకం

10,083 మందికి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి › 3

## వరికి మద్దతు రూ.117 పెంపు

**14 రకాల పంటల కనీస మద్దతు ధరలు పెంచిన కేంద్రం**

**పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్ణయం** › 8

# అప్పులు తెస్తం అభివృద్ధి చేస్తం

**సంక్షేమ పథకాలు అమలు చేస్తాం.. రైతు రుణమాఫీకి కట్టుబడి ఉన్నాం**

**అసెంబ్లీలో చర్చించాకే రైతుభరోసా.. మహిళలకు లక్ష కోట్ల వడ్డీలేని రుణం**

**దేశ సంపదను జనాభా దామాషా ప్రకారం పంచాలి: మంత్రి భట్టి విక్రమార్క**

హైదరాబాద్, జూన్ 19(నమస్తే తెలంగాణ): అప్పులు చేసి ఆస్తులు సృష్టిస్తామని, ఆ సంపదను ప్రజల సంక్షేమానికి ఖర్చు చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం గాంధీ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ... అప్పులు కట్టేందుకు అప్పులు చేస్తున్నారా అంటూ విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి స్పందిస్తూ... 'అప్పు చేసి అప్పు కడతామా లేక అప్పు చేసి ఆస్తులు సృష్టిస్తామా అనేది భవిష్యత్తులో మీరే చూస్తారు. మా ప్రభుత్వం అప్పులు తెస్తుంది.. అభివృద్ధి చేస్తుంది' అని స్పష్టంచేశారు. రుణమాఫీపై ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో ఎలాంటి సందేహాలూ అవసరం లేదని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఈ పనిలో నిమగ్నమైందని తెలిపారు. రైతుభరోసాపై అసెంబ్లీలో చర్చ పెడతామని, అందరి ఆలోచనల మేరకు అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా బృందాలకు ఏడాదికి రూ. 20వేల కోట్ల చొప్పున ఐదేండ్లలో రూ. లక్ష కోట్ల వడ్డీలేని రుణాలు ఇస్తామని తెలిపారు. దేశ సంపదను జనాభా దామాషా ప్రకారం పంచాలని, ఇలా చేయడం వల్ల కొంతమందికి దేశ సంపదను పంచుతున్న బీజేపీ › 3వ పేజీలో




రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా బృందాలకు ఏడాదికి రూ. 20వేల కోట్ల చొప్పున ఐదేండ్లలో రూ. లక్ష కోట్ల వడ్డీలేని రుణాలు ఇస్తాం. దేశ సంపదను జనాభా దామాషా ప్రకారం పంచిపెట్టాలి. అలా చేస్తే కొద్దిమందికి మాత్రమే సంపదను పంచిపెడుతున్న బీజేపీ చర్యలకు అడ్డుకట్ట వేయొచ్చు.

-మంత్రి భట్టి విక్రమార్క

# ఇందిరమ్మ ఇండ్లలో అవినీతి

రుజువైన నేరం.. అక్రమార్కులకు జైలు

ఇండ్లు కట్టకుండానే బిల్లులు లేపిన అధికారులు

కాంగ్రెస్ హయాంలో రూ.62 లక్షల అవినీతి

నలుగురు దోషులకు మూడేండ్ల జైలుశిక్ష, జరిమానా

లింగంపేట, జూన్19: ఇందిరమ్మ ఇండ్లు కట్టకుండానే కట్టినట్టు చూపించి బిల్లులు డ్రా చేసుకున్న అక్రమార్కులను న్యాయస్థానం కటకటాల్లోకి పంపింది. కాంగ్రెస్ పాలనలో ఇండ్లు కట్టకుండానే అవినీతికి పాల్పడిన వారికి మూడేండ్ల జైలుశిక్ష విధిస్తూ ఎల్లారెడ్డి కోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. లింగంపేట ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహ పథకం తీసుకొచ్చింది. ఉమ్మడి శెట్పల్లిసంగారెడ్డి పంచాయతీ పరిధిలోని ఎక్కపల్లి, ఎక్కపల్లి తండా, సజ్జన్‌పల్లి, లొంకల్‌పల్లి, మాలపాటి తదితర గ్రామాల్లోని లబ్ధిదారులకు 90 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. లబ్ధిదారులు ఇండ్లు కట్టకపోయినప్పటికీ గృహనిర్మాణశాఖ అధికారులు వారి సంతకాలను ఫోర్జరీ చేసి బిల్లులు డ్రా చేశారు. ఇందిరమ్మ గృహాల్లో అవినీతి జరిగినట్టు ఆరోపణలు రావడంతో విచారణ జరిపిన డీఈఈ గంగాధర్ › 2వ పేజీలో




## రికార్డుల హోరు

**భారత్, దక్షిణాఫ్రికా రెండో వన్డేలో రికార్డుల వెల్లువ**

**ఒకే మ్యాచ్‌లో నలుగురు సెంచరీలు నమోదు**

**మహిళల వన్డే క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి** › 14

**15 సిక్సర్లతో సరికొత్త ఫీట్ రికార్డుల్లోకి**

**646 పరుగులతో వన్డేల్లో రెండో అత్యధిక స్కోరు**

**మిథాలీరాజ్ సెంచరీల రికార్డు సమం చేసిన మంధాన**

**ఉత్కంఠ పోరులో సఫారీలపై టీమ్ఇండియా గెలుపు**

# షెడ్యూల్ ప్రకారమే గ్రూప్స్ పరీక్షలు

అక్టోబర్ 21 నుంచి గ్రూప్-1 మెయిన్.. ఆగస్టు 7, 8న గ్రూప్-2, నవంబర్ 17, 18న గ్రూప్-3 పరీక్షల నిర్వహణ

**త్వరలోనే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఫలితాలు**


**కసరత్తు చేస్తున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్**

**పోస్టులు పెంచాలంటూ నిరుద్యోగుల డిమాండ్**

**కొన్ని రోజులుగా కొనసాగుతున్న నిరసనలు**

**డిమాండ్ల సాధనకు నేడు ఇందిరాపార్కు వద్ద ధర్నా**

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-1 మెయిన్, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలను షెడ్యూల్ ప్రకారమే నిర్వహించడానికి టీజీపీఎస్సీ ఏర్పాట్లు చేస్తున్నది. ఈ నెల 9న నిర్వహించిన ప్రిలిమ్స్ ఫలితాలు త్వరలోనే విడుదల చేయడానికి కసరత్తు చేస్తున్నది. అనంతరం గ్రూప్-1 మెయిన్ పరీక్షలు అక్టోబర్ 21 నుంచి 27 వరకు › 12వ పేజీలో



నేడు నిరుద్యోగుల

## మహాధర్నా

**బీఆర్ఎస్ మద్దతు**

**కాంగ్రెస్ ప్రభుత్వం మెడలువంచైనా మన డిమాండ్లను సాధించుకుందాం**

**నిరుద్యోగ భృతి, జాబ్‌క్యాలెండర్ అమలు చేయాలి: ఆర్ఎస్ ప్రవీణ్** › 12

# పీసీసీ తీరుపై సీరియస్

12 సీట్లు వస్తాయనుకుంటే ఎనిమిది సీట్లేనా?

లోక్‌సభ ఎన్నికల్లో ఫలితాలపై ఆగ్రహం

నివేదికకు ముగ్గురు సభ్యులతో కమిటీ › 10

## మంత్రి పదవి తీస్కోండి పీసీసీ చీఫ్ ఇవ్వండి!

అధిష్ఠానానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రి ప్రతిపాదన

2029 ఎన్నికల్లో కీలకపాత్ర పోషించేందుకు వ్యూహం › 10



## ఢిల్లీలో ఉక్కపోతకు 50 మంది బలి

దేశ రాజధానిని హడలెత్తిస్తున్న ఎండలు

14 ఏండ్లలో ఎన్నడూ లేనంతగా రాత్రి ఉష్ణోగ్రతలు › 8